# ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

## పార్లమెంటు ఎన్నికల ఫలితాలే నిదర్శనం

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

## తరుణ్‌తో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ భేటీ

**హైదరాబాద్,నజూన్ 14, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు నెలల్లోనే విశ్వసనీయతను కోల్పోయిం దని, పార్ల మెంటు ఎన్నికలే ఇందుకు నిదర్శనం అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ శనివారం జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్‌ను మర్యాదపూర్వ కంగా కలిసారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కు తరుణ్‌చుగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు అరగంటకుపైగా ముచ్చటిం చారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ఆ శాఖకు మంచి పేరు తీసుకుని రావడంతో పాటు ప్రజలకు మరింత మేలు జరిగేలా పనిచేస్తారనే ఆశాభావాన్ని తరుణ్‌చుగ్ వ్యక్తం చేశారు.

పార్లమెంటు ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో బిజెపి పరిస్థితి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణలో ఎనిమిది పార్లమెంటు స్థానాలను గెలిచిన బిజెపి 35 శాతానికిపైగా ఓట్లు సాధించడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన తరుణ్‌చుగ్, నరేంద్రమోడి ప్రభుత్వంలో చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లే ఇది సాధ్యమైందని అభిప్రాయ పడ్డారు.

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు నెలల్లోనే విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నిరాశను ఎన్నికల ఫలితాలు ప్రతిబింబి స్తున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తుందన్నారు. ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి అద్దం పడుతున్నా యన్నారు రాష్ట్రంలో బిఆర్ఎస్ పనైపోయిం దన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపి మాత్రమే ప్రతమ్యాయమయే విషయం కూడా పార్లమెంటు ఫలితాలతో రుజువైంద న్నారు. మరోవైపు బండి సంజయ్‌కు పలువురు నేతల నుంచి అభినందనల పరంపర కొనసాగుతూనే ఉంది.



శనివారం బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కరీంనగరంతో పాటు తెలంగాణ, ఏపి ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిలు సీతారాం నాయక్, బీబి పాటిల్, మాజీ ఎమ్మె ల్యేలు సంకినేని వెంకటేశ్వర్‌రావు, ఎన్‌విఎస్ ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్ర నాయక్ తో పాటు సీనియర్ నేతలు ఆచారి, ఎన్వీ సుభాష్, వీరేందర్ గౌడ్, సంగప్పలతో పాటు పలువురు నేతలు సంజయ్‌ని కలిసిన వారిలో ఉన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు చేసినవారు కనిపించడం లేదా?

## అప్పటి నీటిపారుదల మంత్రి, కాంట్రాక్టర్‌పై చర్యలేవి?

## మాజీ కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలి

## రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతలు

## మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పు చేసిన వారు సిఎం రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టు ఇచ్చిన అప్పటి నీళ్ల మంత్రి హరీశ్‌రావు బయట ఎందుకు ఉన్నారు..ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మెదక్ ఎంపి రఘునందన్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలకు అతినీతికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తాడూరి బాలాగౌడ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన విజయోత్స సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దుబ్బాక అసెంబ్లీ ఉప ఎన్నిక సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి రాజ్‌పుష్పా కంపెనీ నుంచి డబ్బులు తీసుకెళ్లడంతోపాటు బిఆర్ఎస్‌కు అనుకూలంగా పని చేశారని ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్టు అయిన రాధాకిషన్‌రావు ఇచ్చిన వాం గ్మూలంతో సహా డీజీపీకి అప్పగించిన వెంకట్రామ్ రెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారు సిఎం రేవంత్‌రెడ్డికి కనిపించడం లేదా తప్పు చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణిం చాయన్నారు. సుల్తాన్‌బాద్ మండలం కాట్నా పల్లిలో అభం శుభం తెలియని బాలికను ఓ దుర్మార్గుడు ఎత్తుకెళ్లి అత్యాచారం చేయడంతో పాటు హత్య చేయడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుం దన్నారు. మాజీ కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి అవినీతితో సంపాదించిన ప్రతి పైసాను జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లెక్కించే వరకు వదలనని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేద, దళిత రైతుల నుంచి వెంకట్రామ్‌రెడ్డి భూములు లాక్కొని బీనామల పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూములను 30 రోజుల్లో తిరిగి పేద, దళిత రైతులకు ఇవ్వాలని లేనియెడల భూములు ఇప్పించే వరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూమంత్రి శ్రీనివాస్‌రెడ్డిలకు దమ్ము, ధైర్యం ఉంటే వెంటనే వెంకట్రామ్‌రెడ్డి కలెక్టర్‌గా ఉన్న సమయంలో చేసిన అవినీతి, అక్రమాలతోపాటు పేదల నుంచి లాక్కున్న భూము లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తోటపల్లిలో ప్రాజెక్టు నిర్మాణం పేరిట తీసుకున్న భూములను తిరిగి రైతులకు ఇవ్వాలన్నారు.

# జూలై 22న పార్లమెంట్‌లో పూర్తిస్థాయి కేంద్రబడ్జెట్

## అంచనా కేటాయింపు ప్రతిపాదనలపై ఆర్థిక శాఖ

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర అంచనా బడ్జెట్‌పై కసరత్తు జరుగుతోంది. ఈ వార్షిక అంచనా బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ జూలై 22వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టే అవకాశం ఉందని తెలియవచ్చింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సీనియర్ సెక్రటరీ ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం పార్లమెంటరీ వర్షా కాల సమావేశాలు జూలై 22 నుండి అగస్టు 9వ తేదీ మధ్య జరిగే అవకాశం ఉంది. మొదటి రోజున పూర్తి స్థాయి బడ్జెజ్‌ను ప్రవేశపెట్టి, తదుపరి చర్చిండానికి సమయం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

పార్లమెంట్ సమావేశాలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను కేంద్రం ఇంకా ప్రకటించనప్పటికీ, అదే రోజున బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సీతారామన్ గత ప్రభుత్వంలో నిర్వహించిన బాధ్యతలనే తిరిగి చేపట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్థిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి అంచనా బడ్జెట్‌కు సన్నద్ధను ప్రారంభించాలని ఆర్థిక శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నిర్మలా శీతారామన్ బడ్జెట్‌నున ప్రవేశపెట్టిన తర్వాత వరుసగా ఏడు సార్లు బడ్జెట్ సమర్పించిన రికార్డు సృష్టించనున్నారు. కాగా 18వ లోక్ సభ సమావేశాలు ఈ నెల 24 నుండి జూలై 3వ తేదీ వరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. అయితే కేవలం పది రోజులు మాత్రమే జరిగే ఈ సమావేశాల్లో కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక తదితర బిజినెస్‌ను చేపట్టనున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, దానిపై చర్చిండం సాధ్యం కాదని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్షా కాల సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే వీలున్నట్లు సామాచారం.

# ఊట్కూరు ఎస్ఐపై వేటు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఊట్కూరు పోలీసు స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 2 ఐజి సుదీర్ బాబు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఒక కేసులో బాధితుడి ఫిర్యాదుపై వెంటనే స్పందించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు, బాధితుడి పట్ల దురు సుగా ప్రవర్తించినందుకు ఎస్‌పై ఐజి వేటు వేశారు.

### నిర్మల్ రూరల్ ఎస్ఐపై వేటు

కాగా నిర్మల్ రూరల్ ఎస్ఐ ఐకె చంద్రమోహన్‌పై వేటు వేస్తూ మల్టీ జోన్ 1 ఐజి రంగనాథ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. బీమా సొమ్ముకై కేసు దర్యాప్తులో అవకతవకలకు పాల్పడినందుకు సదరు ఎస్ఐపై వేటు పడింది.

# కవితతో తీహార్ జైలులో మాజీమంత్రి కెటిఆర్ భేటీ

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎ స్ ఎంఎల్‌సి కవితను ఆమె సోదరుడు కెటిఆర్ శుక్రవారం ములాఖత్‌లో భాగంగా కలిశారు. ముందుగా తీసుకున్న ములాఖత్‌లో భాగంగా కెటిఆర్ శుక్రవారం ఉదయం ఢిల్లీ వెళ్లి అక్కడి నుంచి తీహార్ జైలుకు వెళ్లారు. అనంతరం ఆయన జైల్లో వున్న కవితతో కాసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కవిత ఆరోగ్యం, యోగ క్షేమం అడిగి తెలుసుకున్నారు. లిక్కర్ స్కాంలో కవితను గత మార్చి నెల 15న ఇడి అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం ఆమె తీహార్ జైల్లో వుండగానే సిబిఐ కూడా అరెస్టు చేయడం విదితమే. అప్పటి నుంచి ఆమె జైల్లోనే వున్నారు. ఆమె దాఖలు చేసిన మధ్యంతర బెయిల్, రెగ్యులర్ బెయిల్ పిటిషన్లను సిబిఐ ప్రత్యేకకోర్టు, ఢిల్లీ హైకోర్టులో డిస్మిస్ కాబడ్డాయి.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** పోలీసు అధికారిగా చెలామణి అవుతూ అమాయ కులను, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పా ల్పడే వారిని బెదిరిస్తూ లక్షలాది రూపా యలను దోచుకుం టున్న ఓ నకిలీ పోలీ సును టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా ఇతని వద్ద నుంచి మూడు లక్షల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు.



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్

నగరంలోని పార్శిగుట్టకు చెందిన జాధవ్ సన్నీ (35) ఓ ప్రైవేటు ఉద్యోగి. అక్కడ వచ్చే జీతంతో జల్సాలు చేయడం, బెట్టింగ్‌లకు పాల్పడడం, రేసింగ్‌లు చేయడంతో దారితప్పాడు. దీంతో తన అవసరాలకు డబ్బు అవసరమై నకిలీ పోలీసు అధికారిగా అవతారం ఎత్తాడు. 2017లో ఒక హోటల్‌కు కార్ల్ గర్ల్‌ను రమ్మని పిలిచి ఆమెను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండు కున్నందుకు మాదాపూర్‌లో ఇతనిపై కేసు నమోదయ్యింది. ఈ కేసులో ఇతగాడు అరెస్టయాడు. కాగా తాజాగా మారియట్ హోటల్‌కు ఒక యువకుడిని పోలీసు అధికా రిగా చెబుతూ పిలిపించాడు. సదరు యువకుడికి సంబంధి చిన నగ్న ఫోటోలు, మరో యువతితో వున్న అశ్లీల ఫోటోలను కుటుం బ సభ్యులకు పంపిస్తానని బెదిరించి మొదట మూడు లక్షల రూపాయలు, ఆ తరువాత రెండు లక్షల రూపాయలు, అనంతరం మరో ఐదు లక్షల రూపాయలు వసూలు చేశాడు. అయినా కూడా ఆ యువకుడిని నిందితుడు వదలకుడా పదేపదే బ్లాక్ మెయిల్ చేయసాగాడు. దీంతో ఆ యువకుడు నేరుగా గాంధీనగర్ పోలీసులను ఆ శ్రయించాడు. దీనిపై కేసు నమోదు కాగా ఈ విషయం తెలుసుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం పక్కాగా వ్యవహరించి మారియట్ హోటల్ వద్ద నిందితుడు జాధవ్ సన్నీను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద మూడు లక్షల రూపాయల నగదుతోపాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. నింది తుడిని తదుపరి విచారణ నిమిత్తం గాంధీనగర్ పోలీసులకు అప్పగించారు.

# గ్రామం యూనిట్‌గా పంటల బీమా

## వ్యవసాయ శాఖ ప్రణాళిక

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** ఈ వానాకాలం సీజను నుంచే పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పనిలో నిమగ్నమంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ పంట బీమా పథకంపై ప్రణాళికలను రూపొందిస్తోంది. ప్రధానంగా గ్రామాన్ని యూనిట్‌గా చేసుకుని ఈ బీమాను అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ భూములు, అందులో పండించే పంటలు, విస్తీర్ణం, సర్వే నెంబర్లు తదితర వివరాలను సేకరించి నివేదికలను తయారు చేస్తున్నారు. అలాగే ప్రీమియం చెల్లింపు, బీమ పరిహారం తదితర అంశాలకు సంబంధించి ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న తీరును అధికారులు ఇటీవలే అధ్యయనం కూడా చేశారు. రాష్ట్రంలో రైతుల వాటా ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే భరించనుంది. ఫసల్ బీమా యోజన కింద హెక్టారుకు పంటలను బట్టి రైతు బాటా కింద దాదాపు రూ.1,000 నుండి రూ.1,600 వరకూ ఉంటుంది. బీమా మొత్తంలో వానాకాలం పంటలకు 2 శాతం, యాసంగి పంటలకు 1.5శాతం, వాణిజ్యపంటలకు 5 శాతం ప్రీమియంను రైతు చెల్లించాల్సి ఉండగా,సర్కారే భరించనుంది.

# పిఆర్‌సి నివేదికను త్వరగా సమర్పించాలి

- మెరుగైన ఫిట్‌మెంట్ ఇవ్వాలి
- టిఎన్‌జిఒ కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పే రివిజన్ కమిటీ(పీఆర్‌సీ) తన నివేదికను త్వరగా ప్రభుత్వానికి సమర్పించాలని టీఎన్‌జీవో రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది. మెరుగైన ఫిట్‌మెంట్‌ను ప్రతిపాదించేలా చూడాలని కోరింది. శుక్రవారం సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నాంపల్లిలోని సెంట్రల్ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో టీఎన్‌జీవో కేంద్ర సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎం హుసేని(ముజీబ్) నియామకం జరిగినట్టు అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రాగి శ్రీనివాస్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ సింగ్, గూడ ప్రభాకర్, షఫీ అహ్మద్, కార్యవర్గ సభ్యురాలుగా గీతా రాణి శనివారం జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. సమావేశంలో చేసిన తీర్మానాలను మీడియాకి వివరించారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. కాంట్రిబ్యూషన్ ద్వారా అన్ని రెఫరల్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స కోసం ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు చేయాలని కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్టు జగదీశ్వర్ తెలిపారు. కోర్టులో ఉన్న మోమో మూలంగా ఉద్యోగుల ఇళ్ల స్థలాలు పంచడానికి ఇబ్బందికరంగా ఉందని.. కావున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ మోమెలను రద్దు చేయించి, భాగ్యనర్ టీఎన్‌జీవో యొక్క ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ స్థానిక సభ్యులకి ఇంటి స్థలాల కేటాయింపు చేయాలని కార్యవర్గంలో తీర్మానించారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాలకి జాయింట్ స్టాఫ్‌కౌన్సిల్ ఏర్పాటు చేయాలని తీర్మానించినట్టు తెలిపారు.

# శ్రీవారి అభిషేకసేవలో మహారాష్ట్ర గవర్నర్ బైసే



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బైసే దర్శించుకున్నారు.ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంగన్‌వాడీల్లో సిలబస్ మార్పు

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా నూతన సిలబస్ తీసుకురావాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా వినూత్న అంశాలు, నూతన పాఠ్యాంశాలతో కూడిన కొత్త పుస్తకాలను రూపొందించింది. ఈ విద్యా సంవత్సరం నుండి వీటిని పిల్లలకు ఇచ్చే నిమిత్తం అంగన్వాడీ కేంద్రాలకు సంబంధిత సంక్షేమ శాఖ అధికారు సరఫరా చేస్తున్నారు. రాష్ట్రలోని అంగన్వాడీలో తంగేడు పువ్వు, పాలపిట్ట అనే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పిల్లల వయసుల వారీగా ఒకటి, రెండు నమూనాలతో ఉన్న పుస్తకాలను ఇచ్చేవారు. అయితే వీటి పట్ల పెద్దగా ఆసక్తి చూపించడం లేదని గుర్తించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు కొత్త పుస్తకాలు, పాఠ్యాంశాలను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా పాలపిట్ట, తంగేడు పుస్తకాల స్థానంలో ప్రియదర్శిని పేరుతో ఒకే పస్తుకాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ ప్రియదర్శినిలో పిల్లల వయసుల వారీగా ఒకటి, రెండు నమూనాలతో అందుబాటులోకి వస్తున్నాయి. అంగన్వాడీ విద్యను ఆటలు, పాటలు, కథల రూపంలో చిట్టి బుల్రకు సులువుగా అర్థమయ్యేలా రూపొందిం చినట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారవర్గాలు తెలిపాయి.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దేందుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సూచనలు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఆందోళనకరంగా వున్న తరుణంలో దీనిని చక్కదిద్దేందుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సర్కారుకు కొన్ని సూచనలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. గత బిఆర్ఎస్ స ర్కారు హయాంలో రాష్ట్ర అప్పులు 6.72 కోట్ల లక్షల రూపాయలుగా తేలిందని. దీని వల్ల రాష్ట్ర ఆదాయంలో 34 శాతం కేవలం వడ్డీలు చెల్లించేందుకే సరి పోతుంద ని పద్మనాభ రెడ్డి ఆందోళన చెందారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గాడిన పెట్టేందుకు సర్కారు తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. ఇదే సమయంలో కొన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రెవెన్యూ ఖర్చులో 40 శాతం పాలనా వ్యవహారాలకే ఖర్చవుతుందని, ఇందులో పది శాతం దుబారా ఖర్చును తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త వాహనాలను కొనరాదని, ప్రభుత్వ భవనాలు, కుల సంఘాల భవనాలను నిర్మించరాదని, నాయకులు, అధికారుల విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించా లని ఆయన సూచించారు. ప్రభుత్వం తరపున విందులు, ఫంక్షన్లు నిలిపి వేయాలని, రైతు భరోసా కేవ లం ఐదు ఎకరాలలోపు వారికే ఇవ్వాలని, పడీతూ భూములకు రైతు బంధు నిలిపి వేయాలని, దళిత బంధు పథకంలో లబ్దిదారులకు కలెక్టర్లు ఎంపిక చేయాలని, ఇందులో రాజకీయ జోక్యం వుండరాదని, ఎంపికైన వారికి శిక్షణ ఇచ్చి, వచ్చే ఏడాదికి నిధులు ఇవ్వాలని ఆయన సూచించారు.

బోరుబావులకు ఉచిత కరెంటు రెండు బోర్లకే పరిమితం చేయాలని, అంతకు మించి బోర్లు వుంటే కరెంటు ఛార్జీలు వసూలు చేయాలని, ఈ ఏడాది భారీ నీటి పారుదల ప్రా జెక్టులు ఆపి, ఒకటి రెండేళ్లలో ఫలితాలు వచ్చే చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులను చేబట్టాలని పద్మనాభ రెడ్డి సూచించారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు వచ్చే ఏడాది నుంచి నిధులు వి డుదల చేయాలని, సిఎం సహా మంత్రులు, ఎంఎల్ఎల జీత భత్యాలలతో పది శాతం కోత విధించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్లలో 50 శాతం ప్రభుత్వం భ రించి మిగతా 50 శాతం నిధులను లబ్దిదారులు భరించే విధంగా చూడాలని ఆయన సూచించారు. కొత్తగా కార్పొరేషన్లతో పాటు ఛైర్మన్లు ఇతర సిబ్బంది, వాహనాల వంటివి వచ్చే ఏడాది నుంచి చేబట్టాలని ఆయన సూచించారు.

# జూలై 14న టిజి జెన్కో ఎఇ రాత పరీక్ష

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టిజిఎస్ జెన్కో)లో అసిస్టెంట్ ఇంజినీర్, కెమిస్ట్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన రాత పరీక్ష తేదీలు విడుదలయ్యాయి. జూలై 14వ తేదీన హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో రాత పరీక్షల నిర్వహించనున్నట్లు జెన్కో సిఎండి రిజ్వి నోటిఫికేషన్‌లో తెలిపారు. మూడు షిఫ్టులలో ఈ పరీక్ష జరుగనుంది. మొదటి షిఫ్ట్ మెకానికల్, కెమిస్ట్ పోస్టులకు సంబంధించి ఉదయం 9 గంటల నుండి 10.40 గంటల వరకూ, రెండో షిఫ్ట్‌లో ఎలక్ట్రికల్ పోస్టులకు మధ్యాహ్నం 1 గంట నుండి 2.40 గంటల వరకూ, మూడో షిఫ్ట్ సివిల్,ఎలక్ట్రికల్ పోస్టులకు సంబంధించి సాయంత్రం 5 గంటల నుండి 6.40 గంటల వరకూ రాత పరీక్ష జరుగుతుంది. జూలై 3 నుండి అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా మొత్తం 339 పోస్టుల భర్తీకి 2023 అక్టోబరు 4న నోటిఫికేషన్ జారీ చేశారు. తొలుత రాత పరీక్షకు ఈ ఏడాది మార్చి 31న నిర్వహించాలని నిర్ణయించిన ఎన్నికల కోడ్ కారణంగా అది వాయిదా పడింది. తాజాగా ఈ రాత పరీక్షను జూలై 14న నిర్వహించనున్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి నిబద్ధతతో కృషి చేయండి

## డిసిలు, ఎసిలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదు

## సరైన పనితీరు కనబరచని యంత్రాంగంపై కఠిన చర్యలు

## ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల సమావేశంలో కమిషనర్ శ్రీధర్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని తెలంగాణ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ సూచించారు. ఉన్నతాధికారులు పనిచేస్తూ కింది స్థాయి వారితో పని చేయించుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. శుక్రవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో అన్ని జిల్లాల డిసిలు, ఎసిలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రధానంగా డిసిలు, ఎసిలు ఆశించిన స్థాయిలో విధులను నిర్వర్తించడం లేదనీ, ఇక నుంచి మీరు పని చేస్తూ ఆబ్కారి శాఖ సిబ్బందిని చురుకుగా పని చేయించాలని సూచించారు. ఎక్సైజ్ శాఖలో అధికారులు కనబరుస్తున్న నిర్లిప్తతపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందనీ, ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతో జరగాల్సిన సమావేశం చివరి నిమిషంలో వాయిదా పడిందని తెలిపారు. త్వరలో ఉన్నతాధికారులతో జరిగే సమావేశానికి సంబంధిత శాఖ అధికారులు అన్ని రికార్డులతో హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు. మారుమూలు జిల్లాలతో పాటు మహానగరానికి దగ్గరగా ఉన్న జిల్లాలలో సైతం ఆశించిన స్థాయిలో నాటుసారా తయారీ, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ దిగుమతులపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో పాటు ఇతర యంత్రాంగం గట్టి నిఘా పెట్టి అరికట్టాలని ఆదేశించారు. ప్రతీ నెలా ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పనితీరుపై నివేదికలు తయారు చేసి ఇవ్వాలని స్పష్టం చేశారు. కొందరు ఎక్సైజ్ అధికారులు స్థానికంగా ఉండటం లేదని ఫిర్యాదులు వచ్చాయనీ, ఇక నుంచి కచ్చితంగా హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలన్నారు. ఇక నుంచి సరైన పనితీరు కనబరచని యంత్రాంగంపై కఠిన చర్యలు తీసుకుంటామనీ, బాగా పనిచేసిన వారికి సన్మాన పత్రాలు ఇస్తామన్నారు. అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు వారికి రావాల్సిన ప్రమోషన్లు, ఇతర బెనిఫిట్స్ ఇవ్వడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తెలంగాణలో బీర్ల కొరత లేకున్నా ఇంకా బీర్ల కొరత ఉన్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై ఆయా ప్రాంతాల్లోని ఎక్సైజ్ అధికారులు స్పందించాలని సూచించారు. కింగ్ ఫిషర్ బీర్లు అందుబాటులో ఉన్నాయనీ, వాటిని మద్యం దుకాణదారులు పక్కదారి పట్టిస్తున్నారనీ, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా ఈమధ్య కాలంలో సైబర్ క్రైమ్ పెరిగిపోయిందనీ, సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని సూచించారు. ఎక్సైజ్ శాఖలో బదిలీలు జరుగుతున్నాయనీ, ఫలానా చోట పోస్టింగ్ ఇప్పిస్తామని మోసం చేసే వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ అజయ్, బ్రూవరీస్ కార్పొరేషన్ జీఎం అబ్రహంతో పాటు అన్ని జిల్లాల డిసిలు, ఎసిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వం
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
ఇరిగేషన్ సర్కిల్, హిల్ కాలనీ, నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా, హిల్ కాలనీ, ఇరిగేషన్ సర్కిల్ నుండి టెండర్లు ఆహ్వానించుచున్నారు. టెండర్ నోటీసు నెం. 01SE/ICHC/2024-25, తేది: 12.06.2024 పనిపేరు: "Removal of Existing Steel wire ropes and Supply and fixing of Steel wire ropes for 125T/25T Gantry and 75T/25T Gantry Cranes of Nagarjuna Sagar Dam" for an amount రూ. 25,64,210/- తేది: 14.06.2024 నుండి 21.06.2024, మ.3.00గం. వరకు దరఖాస్తులు లభిస్తాయి మరియు చివరి తేది: 21.06.2024, సా.5.00గం. వరకు స్వీకరిస్తారు. తదుపరి సమాచారము కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ను సంప్రదించగలరు.

సం/-. పి.వి.యస్.నాగేశ్వరరావు, పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, హిల్ కాలనీ.

DIPR.No. 617-PP/CL/Advt/1/2024-25 తేది: 14.06.2024

